# రాజీవ్ విద్యామిషన్ (ఎస్.ఎస్.ఎ), ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్
# పిల్లల ప్రతిభా పాటవ పోటీల నిర్వహణ

- రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో కింది కార్యక్రమాలు 2012-13 విద్యా సంవత్సరంలో నిర్వహించాలి. కార్యక్రమాల నిర్వహణ ద్వారా పిల్లల ప్రతిభాపాటవాలను వెలికితీయడంతో పాటు ఆయా అంశాల పట్ల విద్యార్థులకు పూర్తి స్థాయి అవగాహన కలిగించాలి

## నిర్వహించవలసిన కార్యక్రమాలు

| | |
|---|---|
| 6.8.2012 | ప్రపంచ శాంతి దినం |
| 29.8.2012 | జాతీయ క్రీడల దినోత్సవం |
| 8.9.2012 | అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం |
| 01.10.2012 | అంతర్జాతీయ వృద్ధుల దినం |
| 24.10.2012 | ఐక్యరాజ్యసమితి దినం |
| 11.11.2012 | జాతీయ విద్యా దినోత్సవం |
| 14.11.2012 | బాలల దినోత్సవం (బాలల స్వయం పరిపాలన దినోత్సవం) |
| 14.11.2012 నుండి 21.11.2012 | గ్రంథాలయ వారోత్సవాల సందర్భముగా పఠనోత్సవాలు నిర్వహించడం. |
| 20.11.2012 | అంతర్జాతీయ బాలల హక్కుల దినం |
| 26.11.2012 | ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినం |
| 10.12.2012 | మానవ హక్కుల దినం |
| 22.12.2012 | గణిత దినోత్సవం (రామానుజన్ జన్మదినం) |
| ఫిబ్రవరి'2013 మొదటివారం | స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో మేళాలు |
| 28.2.2013 | జాతీయ సైన్స్ దినోత్సవం (సి.వి. రామన్ జన్మదినం) |
| మార్చి, 2013 మొదటివారం | పాఠశాల వార్షికోత్సవాలు |

- సాధారణంగా పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ (15 ఆగష్టు), గణతంత్ర దినోత్సవ (26 జనవరి) వేడుకలు, ఉపాధ్యాయ దినోత్సవ (5 సెప్టెంబరు) కార్యక్రమాల వంటివి ప్రతి విద్యా సం॥రం పెద్ద ఎత్తున నిర్వహిస్తుంటారు. పైన తెలిపిన ముఖ్య దినాలు, కార్యక్రమాలతో పాటు ప్రాముఖ్యత కలిగిన మరికొన్ని కార్యక్రమాలతో "వార్షిక ప్రణాళిక" రూపొందించుకొని ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలి.

## పాఠశాల స్థాయిలో కార్యక్రమాల నిర్వహణ

- సాధారణంగా ఏ కార్యక్రమమైతే పాఠశాల సముదాయం, మండల స్థాయిలో నిర్వహించాలో ఆ రోజుకు ముందురోజు అన్ని పాఠశాలల్లో పాఠశాల స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలి.
- ఇందులో భాగంగా పాఠశాలల్లో 3, 4, 5 తరగతులు ఒక స్థాయిగా, 6, 7 తరగతులు ఒక స్థాయిగా, 8వ తరగతి ఒక స్థాయిగా పోటీలు నిర్వహించాలి.
- ప్రతి పాఠశాలలో మూడు స్థాయిల విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీలు నిర్వహించాలి.

రోజు ప్రాముఖ్యతపై ఈ క్రింది కృత్యాలు చేపట్టాలి.

  - నాటకీకరణ
  - వ్యాసరచన
  - వక్తృత్వం
  - చిత్రలేఖనం
  - పజిల్స్
  - క్విజ్
  - ఏకపాత్రాభినయం
  - ఫాన్సీడ్రస్
  - సెమినారు
  - మేళా వంటివి నిర్వహించాలి.

- పిల్లల సృజనాత్మకతను, ప్రతిభను వెలికితీసే విధంగా పోటీలు నిర్వహించాలి.
- కార్యక్రమ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు ముందే చేసుకోవాలి.
- పాఠశాల స్థాయి కార్యక్రమాల నిర్వహణకు స్కూల్ గ్రాంటులో కొంత మొత్తం వినియోగించుకోవాలి.
- కార్యక్రమ నిర్వహణలో అందరు పిల్లలను, తల్లిదండ్రులను, ఎస్.యం.సి సభ్యులను, ప్రజాప్రతినిధులను, ఎన్.జి.ఓలను, మహిళా సమాఖ్య, యువ జనసంఘాలను భాగస్వాములుగా చేయాలి.
- పాఠశాలలోని ఉపాధ్యాయులందరికి బాధ్యతలు పంచాలి.
- పాఠశాల కార్యక్రమంతో పాటు ఇది ఒక ఆవాసప్రాంత కార్యక్రమంగా రూపొందించి అమలు చేయాలి.
- ఎక్కువ అంశాలలో చురుకుగా పాల్గొన్న లేదా విజేతలైన విద్యార్థులకు పాఠశాల వార్షికోత్సవాల సందర్భముగా వారి ప్రతిభను గుర్తిస్తూ బహుమతులు, సర్టిఫికేట్ ప్రధానం చేయాలి.

## స్కూల్ కాంప్లెక్స్ / మండల స్థాయిలో కార్యక్రమాల నిర్వహణ

- మండల స్థాయిలో పోటీలు మధ్యాహ్నం వరకు నిర్వహించాలి. మధ్యాహ్నం తర్వాత సమావేశం నిర్వహించి ఆ రోజు ప్రాముఖ్యతను వివరించి, పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయాలి.
- మండల విద్యాధికారి బాధ్యత తీసుకొని మండల, స్కూల్ కాంప్లెక్స్ స్థాయికి ముందు రోజు అన్ని పాఠశాలల్లో పోటీలు జరుగునట్లుగా, పాఠశాలల్లో కూడా సమావేశాలు నిర్వహించి విద్యార్థులకు ఆ రోజు ప్రాముఖ్యత వివరించునట్లుగా చూడాలి. మండల రిసోర్స్ పర్సన్స్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ సహకారంతో ఈ కార్యక్రమాలు నిర్వహించాలి.
- పాఠశాల స్థాయి కార్యక్రమాల నిర్వహణ సమయంలో యం.ఇ.ఓ, యం.ఆర్.పి, సి.ఆర్.పి, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బాధ్యతలు పంచుకొని, పాఠశాలలను కేటాయించుకొని అన్ని పాఠశాలలను పరిశీలించాలి.
- మండల స్థాయి పోటీల నిర్వహణకు, విజేతల ఎంపికకు అవసరమైన న్యాయ నిర్ణేతలను ముందే ఎంపిక చేసుకోవాలి.
- మండల విద్యా వనరుల కేంద్రంలో కార్యక్రమాలు నిర్వహించాలి. మేళాల వంటి వాటికి స్థలం సరిపోనట్లయితే అన్ని వసతులున్న ఉన్నత పాఠశాలలో కార్యక్రమాలు నిర్వహించాలి.
- స్కూల్ కాంప్లెక్స్ / మండల స్థాయి అధికారులను, ఎస్.యం.సి సభ్యులను, ప్రజాప్రతినిధులను, వివిధ సంఘాలను, ఎన్.జి.ఓలను కార్యక్రమంలో భాగస్వాములుగా చేయాలి.
- కార్యక్రమ నిర్వహణకు స్కూల్ కాంప్లెక్స్ / యం.ఆర్.సి గ్రాంటులో కేటాయించిన మొత్తాన్ని వినియోగించుకోవాలి.
- కార్యక్రమాల గురించి విస్తృతంగా ప్రచారం నిర్వహించాలి.
- కార్యక్రమంలోని అన్ని అంశాలతో నివేదిక రూపొందించి జిల్లా, రాష్ట్ర ప్రాజెక్టు కార్యాలయాలకు అందజేయాలి.

## జిల్లా ప్రాజెక్టు కార్యాలయం నిర్వహించవలసిన అంశాలు

- కార్యక్రమాల గురించి దినపత్రికలలో, మీడియాలో విస్తృత ప్రచారం చేయాలి.
- కరపత్రాలు ముద్రించి పాఠశాలలకు, సమాజ సభ్యులకు అందించాలి.
- యం.ఇ.ఓ, యం.ఆర్.పి, సి.ఆర్.పి, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు ముందే సమావేశం నిర్వహించి కార్యక్రమంలో వారు చేపట్టవలసిన బాధ్యతల గురించి వివరించాలి.
- పాఠశాల, స్కూల్ కాంప్లెక్స్, మండల స్థాయి కార్యక్రమాల నిర్వహణ ప్రణాళికపై స్పష్టమైన అవగాహన కలిగించాలి.
- ప్రతి మండలాన్ని, మండలాలలోని కొన్ని పాఠశాలలను జిల్లా ప్రాజెక్టు కార్యాయలం వారు సందర్శించేట్లుగా ప్రణాళిక రూపొందించుకొని తప్పక సందర్శించాలి.
- PO, AMO, AAMO, SRG, DRG, DIET Faculty, ఇతర సెక్టోరల్ అధికారులకు మండలాలు కేటాయించాలి.

- కార్యక్రమంలోని అన్ని అంశాలతో పూర్తి స్థాయి నివేదిక రూపొందించి రాష్ట్ర ప్రాజెక్టు కార్యాలయానికి అందజేయాలి.
- జిల్లా స్థాయి కార్యక్రమాల నిర్వహణకు ముందే అన్ని ఏర్పాట్లు చేసుకొని, అన్ని విభాగాల వారు పాల్గొనేట్లు చూడాలి.

## గమనిక

- పై కార్యక్రమాలే కాకుండా మరికొన్ని కార్యక్రమాలు జిల్లా, మండల, పాఠశాల స్థాయిలో రూపొందించుకొని అమలు చేయాలి.
- పాఠశాలకు మంజూరు చేయబడిన గ్రాంటుల నుండి అవసరమైన మొత్తాన్ని కార్యక్రమాలకు వినియోగించాలి.
- పోటీలకు సంబంధించి కొన్ని అంశాలు మాత్రమే ఇవ్వబడ్డాయి. అవసరాన్ని బట్టి పోటీలు నిర్వహించే అంశాలను నిర్ణయించుకోవాలి.
- కొన్ని కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి గతంలో ఉపాధ్యాయులకు శిక్షణనిచ్చి, నిర్వహించవలసిన విధానాలతో మాడ్యూళ్లు ఇవ్వడం జరిగింది. వాటిని పరిశీలించి కార్యక్రమాలను నిర్వహించాలి.
- ప్రాముఖ్యత కలిగిన రోజు కంటే ముందు రోజే పాఠశాల స్థాయిలో పోటీలు నిర్వహించి, విజేతలను మరుసటి రోజు మండల స్థాయి పోటీలకు పంపించాలి.
- మండల స్థాయిలో కార్యక్రమం నిర్వహించిన విధంగానే పాఠశాల స్థాయిలో కూడా కార్యక్రమం నిర్వహించాలి.

  ఉదా॥ 6.8.12 నాడు ప్రపంచ శాంతి దినం ఉంటే 5.8.12 నాడు పాఠశాలల్లో వివిధ అంశాలలో పిల్లలకు పోటీలు నిర్వహించాలి. మండల స్థాయిలో 6.8.12 నాడు ఉదయం పోటీలు, మధ్యాహ్నం సమావేశం నిర్వహించాలి. 6.8.12 నాడు పాఠశాలల్లో కూడా ఉదయం ర్యాలీలు, మధ్యాహ్నం సమావేశం నిర్వహించాలి.
- 14 నవంబరు నాడు రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించునట్లుగా ప్రణాళిక తయారు చేసుకోవాలి. మండల స్థాయిలో చిన్నారుల సభ నిర్వహించాలి.
- ఇదే విధంగా అన్ని కార్యక్రమాలకు ప్రణాళికను ఆయా స్థాయిల వారు రూపొందించుకొని అమలుపరచాలి.
- ఈ కార్యక్రమాలన్ని పిల్లల్లో నిక్షిప్తమైన అంతర్గత శక్తులను వెలికితీయుటకు, వారిలో ఉన్న ప్రతిభా పాటవాలను పెంపొందించుటకు, పిల్లల మూర్తిమత్వం వికసించుటకు దోహదపడతాయని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈ కార్యక్రమాలలో పిల్లలు పాల్గొనడం ద్వారా అభ్యసనం సహజసిద్ధంగా అనియత రూపంలో జరుగుతుంది. పాఠశాలలో రోజువారీ తరగతుల నిర్వహణకు ఆటంకం కలుగకుండా ఈ కార్యక్రమాలు నిర్వహించాలి. ప్రత్యేక కార్యక్రమం పేరుతో తరగతులను, విద్యార్థులను వదలరాదు. తగిన ప్రణాళికతో తరగతులు, పాఠశాల నిర్వహణకు ఆటంకం కలుగకుండా కార్యక్రమాలను అమలు చేయాలి.
- మేళాలు నిర్వహించినప్పుడు ఉపాధ్యాయుడు రూపొందించిన వస్తువులతో బాటు విద్యార్థులు రూపొందించిన వస్తువులకు కూడా తగిన ప్రాతినిధ్యం ఇవ్వాలి.